

అక్రమ వడ్డీ, ఫైనాన్స్ వ్యాపారస్తులపై

## పోలీసుల కొరడా

- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు, 14 కేసులు నమోదు,16,13,000/- నగదు రూపాయలు, 359 డాక్యుమెంట్లు స్వాధీనం.
- సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవు.
- ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన నిబంధనలకు లోబడి ఫైనాన్స్ నిర్వహించాలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.

2లో..

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం, ఏప్రిల్ 7, 2024 పేజీలు : 08



# సంక్షోభంలో వ్యవసాయం

రైతు దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ భవన్ లో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రైతు దీక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు రైతు బంధు కోసం మేము 7500 కోట్లు పెట్టినం... కానీ కాంగ్రెస్ వాళ్ళు వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చి రైతు బంధు బంద్ పెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణలో వ్యవసాయ సంక్షోభంలో రుకుపోయింది. అన్నారు ఇంత త్వరగా రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభం గురించి మాట్లాడుకోవాల్సి రావటం బాధాకరం. అనికాంగ్రెస్ హామీలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారని అన్నారు.ఎర్రటి ఎండల్లోనూ కేసీఆర్ రైతుల కోసం బయటకు వచ్చి నేనున్నా అని వారికి భరోసా ఇస్తున్నారు. కేసీఆర్ బాటలో నడుస్తూ మిగతా 2లో..





## రైతులపై కేసీఆర్ కపట ప్రేమ

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): రైతులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కపట ప్రేమ చూపిస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా నష్ట పోయిన పంటలను చూడటానికి వచ్చిన కేసీఆర్ మాట్లాడే మాటలను చూస్తే ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఖమ్మంలో రైతులకు బేడీలు వేశారని, వరంగల్ లో రైతుల మీద లాటి ఛార్జ్ చేశారని గుర్తు చేశారు. వడగళ్ల వాన వల్ల రైతులు పంట నష్టపోతే వారికి నష్ట పరిహారం ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు 1600 కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ ఇస్తే ఇప్పుడు తెలంగాణను అప్పుల పాలు మిగతా 2లో..

## నీళ్లు ఇచ్చేదాక నిన్నొదల రేవంత్ రెడ్డి

రైతుల బాధ చూసి హృదయం చలించి పోయింది

రైతుల కోసం అవసరమైతే కెనాల్ గేట్లు బద్దలు కొడతా

రైతు దీక్షలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : రైతులకు మరో తడి నీళ్లు అందించేదాకా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వదిలిపెట్టనని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పిలుపుమేరకు హుజరాబాద్ పార్టీ కార్యాలయం వద్ద చేపట్టిన ఒక్కరోజు రైతు దీక్షలో భాగంగా ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆదేశాల మేరకు 118 నియోజకవర్గాలతో పాటు ఈ నియోజకవర్గంలో కూడా రైతులకు ప్రభుత్వం వెంటనే సాగునీరు అందించాలని ఉద్దేశంతో దీక్ష చేపట్టామన్నారు. ఈ దీక్ష రాజకీయాల కోసం చేయడం మిగతా 2లో..



## పకడ్బందీగా విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్ ను రెండు, మూడు సార్లు చదవాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) ఏప్రిల్ –06: భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 1050 మంది పోలింగ్ అధికారులకు ఏప్రిల్ 2, ఏప్రిల్ 4, ఏప్రిల్ 6 తేదీలలో మూడు రోజుల పాటు పోలింగ్ నిర్వహణకు మిగతా 2లో..

## రైతులపై కేసీఆర్ కపట ప్రేమ

మొదటిపేజీ తరువాయి..

చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం గురించి ప్రజలకు తెలియాలని రమ్మంటే మొకం చాటేశారన్నారు. రైతులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో ఇచ్చిన ఎకరానికి పది వేలు ఇస్తానని చెప్పి ఇవ్వలేదని నిలదీశారు. రైతులకు ఉచిత కరెంటు ఇచ్చామని, అది కాంగ్రెస్ వల్లనే సాధ్యం అయిందన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమిలు నేరవెస్తుంటే, పార్లమెంటు ఎన్నికల్లో ఒక్క సీట్ రావటం లేదని తెలిసి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని అన్నారు. నేతన్నల 275 కోట్ల రూపాయల బకాయిలు ఉండుటకు మాజీ మంత్రి కెటిఆర్ కారణమని, అవి ఇస్తే నేతన్నలు వారితో వుండరనే బకాయిలు ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నరసయ్య, వైద్య శివప్రసాద్, మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి మాస్టర్ ట్రైయినర్లచే అవసరమైన శిక్షణ అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గతంలో మనం వంద సార్లు ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ అప్రమత్తంగానే ఉండాలని, ప్రతి ఎన్నికకు ఎన్నికల కమీషన్ కొత్త, కొత్త మార్గదర్శకా లను జారీ చేస్తుందని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై మనకు పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల కమీషన్ నిబంధనలపై వివిధ రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లకు సంపూర్ణ అవగాహన ఉంటుందని, మనకు నిబంధనలపై అవగాహన లేకపోతే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ముందు రోజే కల్పించి, పోలింగ్ కు సిద్ధంగా ఉందని ముందుగానే సంబంధిత అధికారుల నుంచి సర్టిఫికెట్ తీసుకుంటా మని, పోలింగ్ కేంద్రాల వద్ద షామియాన, లైన్ ల వద్ద కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, మహిళలకు పురుషులకు ప్రత్యేకంగా లైన్లు ఉండాలని, దివ్యాంగులు సీనియర్ సిటిజన్లు త్వరగా వారి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ఓటర్ వివరాలు నమోదు చేసే 17ఏ రిజిస్టర్ లో ఓటరు గుర్తింపు కార్డు చివరి 4 సంఖ్యలు వేస్తే సరిపోతుందని, పోలింగ్ బూత్ లోకి సెల్ ఫోన్లు అనుమతించ బడవని, ఓటర్లను సరిగ్గా చెక్ చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. శిక్షణా కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు కల్పించాలని, శిక్షణకు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి ఫారం 12 వివరాలను సేకరించి వాటిని పకడ్బందీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎం.ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోవ్యవసాయం





మొదటిపేజీ తరువాయి..

రైతుకు అండగా ఉండేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సైతం రైతు దీక్ష కార్యక్రమం చేస్తున్నారు.ఎన్నికల కోడ్ తో రేవంత్ రెడ్డి పాలన అధికారం నా చేతిలో లేదు అంటున్నాడు. ఆయనకు ఉన్న అవగాహన అది. అందుకే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందే రైతు హామీలపైన మేము ప్రభుత్వాన్ని ప్రశ్నించాం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు స్పష్టంగా చెప్పండి. 500 రూపాయల అదనపు బోనస్ ఇస్తారో, లేదో చెప్పండి? ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఎన్నికల కమిషన్ కి ఉత్తరం రాయండి. 500 రూపాయల బోనస్ తో పాటు, రైతుల పంట నష్టానికి ఎకరానికి రూ. 25 వేల రూపాయలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. మా పార్టీ తరఫున కూడా మద్దతు ఇస్తాం. అన్నారుఈసీ అందుకు ఒప్పుకోకుంటే వెంటనే ప్రతి రైతు అమ్మిన బియ్యం గింజను లెక్కలోకి తీసుకొని ఎలక్షన్లు ముగిసిన వెంటనే వారికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లించాలి. కాంగ్రెస్ వాళ్లు రైతులకు ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు ఎన్నికల కమిషన్ సాకు చెబుతున్నారు. మంత్రి శ్రీధర్ బాబు వర్షాలు పడలేదని అబద్ధాలు చెబుతున్నారు. కానీ వాతావరణ శాఖ నివేదిక మాత్రం సాధారణ వర్షపాతం కన్నా ఎక్కువగా నమోదైందని తెలిపింది. అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తంలో ఉన్న 300 పిల్లర్లలో రెండు, మూడు పిల్లర్లలో సమస్య వస్తే కాళేశ్వరం ప్రాజెక్ట్ ను విఫల ప్రాజెక్టుగా చూపించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది. రాజకీయ లబ్ధి కోసమే లక్షల ఎకరాల పంట పొలాలను కాంగ్రెస్ ఎండబెట్టింది. కేసీఆర్ ను బద్నాం చేయాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ పార్టీ... పంటలు ఎండబెట్టి రైతుల పొట్ట కొడుతోంది. కొట్టుకుపోయిందన్న కాళేశ్వరంలో నంది పంపు హౌస్ ఎట్ల ప్రారంభమైంది...ఇప్పుడు నీళ్లను ఎట్ల పారిస్తున్నారు? డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి... ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా? ... వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలె.రైతుల తరఫున మనం కొట్లాడకుంటే కాంగ్రెస్ పార్టీ హామీలను పక్కనపెడుతుంది. ఇప్పుడు కూడా కాంగ్రెస్ కు ఓటు వేస్తే ఇచ్చిన అన్ని హామీలను ఎగకొడుతారు. హామీలు అమలు చేయకున్నా ప్రజలు ఓటు వేశారని చెప్తారు. రేవంత్ రెడ్డి తన వంద రోజుల పాలనకు రెఫరెండం అంటున్నాడు. మరి కాంగ్రెస్ పార్టీ హామీల ద్వారా ప్రయోజనాలు పొందిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటు వేయండి. రైతుభరోసా, 4000 పెన్షన్, 2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ ఓటు వెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటు వేయండి. అన్నారు.హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉన్నది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా చేయడం చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం. రేపటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద గులాబీ కండువా కప్పుకొని వెళ్లి... ప్రధాన ప్రతిపక్షంగా ప్రభుత్వాన్ని నిలదీద్దాం. అన్నారు.మీ 500 రూపాయల బోనస్ ఏమైంది అని ప్రశ్నిద్దాం. రైతుల తరఫున ఈ ప్రభుత్వాన్ని మనం ప్రశ్నిద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికి గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 70 ఏళ్ల వయసులో కేసీఆర్ రైతుల కోసం కొట్లాడుతుంటే... రైతులు ఆత్మహత్య చేసుకుంటే ముఖ్యమంత్రి మాత్రం క్రికెట్ మ్యాచ్ చూస్తున్నాడు ముఖ్యమంత్రి అనేటోడు లంకె బిందెల కోసం వెతుకుతారా? ముఖ్యమంత్రి చేయాల్సింది రాష్ట్రానికి ఆదాయం పెంచటం. పెట్టుబడులు తేవటం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయటం. మంది పిల్లలను మా పిల్లలు అని రేవంత్ రెడ్డి చెప్పుకోవటం సిగ్గు చేటు. 30 వేల ఉద్యోగాలు ఇచ్చినా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి...మీ ప్రభుత్వం వచ్చినంక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తన ఖతాలో వేసుకుంటే నడవది రేవంత్ రెడ్డి. 30 వేల ఉద్యోగాలు పక్కన పెట్టి... ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలు ఇయ్యాల్సిందే. ఒకవైపు రైతన్న ఇంకోవైపు నేతన్న ఆత్మహత్యలు చేసుకుంటున్నారు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. వారికోసం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తాం. నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం. బీజేపీ నేత ఈటల రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతుండు. బీజేపీ రుణమాఫీ గురించి మాట్లాడటమంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లే. ఇదే మోడీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చింది నిజం కాదా? ఇదే బీజేపీనాయకులు రైతులను జీపులతో తొక్కి చంపింది. రైతులకు రుణమాఫీ అనుచితం అన్నది ఇదే నాయకులు కదా? అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీల కోసం పద్నాలుగున్నర లక్షల కోట్లు మాఫీ చేసిన నాయకులు రైతుల గురించి మాట్లాడడం దారుణం. అని అన్నారు

## నీళ్లు ఇచ్చేదాక నిన్నొదల రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి.

లేదని, రైతుల బాధ ఆవేదన చూసి నా హృదయం బరువెక్కిందని అందుకోసమే రైతుల పక్షాన నిలబడుతున్నామని అన్నారు. నియోజకవర్గంలోని రైతులందరూ నీళ్ల కోసం పడే గోస చాలా దయనీయంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని కమలాపూర్ ఇల్లంతకుంట జమ్మికుంట మండలాలలోని చాలా గ్రామాల రైతులు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్క ఎకరం కూడా ఎందుకు ఎండ లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ దుస్థితి ఎందుకు ఎదురయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు సరిపడా నీళ్లు ఎందుకు అందించడం లేదో చెప్పాలని అని ఆయన డిమాండ్ చేశారు. రైతు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఎంత అందంగా ఉంటుందో కెసిఆర్ రాష్ట్రం తో పాటు దేశం మొత్తానికి చూపించారన్నారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోగానే రైతులకు నీళ్లు బంద్, రైతుబంధు అయిపోతాయి, కరెంటు కట్ అయిపోతుందా అని ఆయన ప్రశ్నించారు. పరిపాలన చేయడం చాతకాక పోవడంతోనే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల కోసం కేసీఆర్ కష్టపడుతూ పొలాల వంటి తిరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం సరదాగా ఐపీఎల్ మ్యాచ్ వీక్షించడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి రైతు కాదని ఒక బ్లాక్ మేయర్, బ్రోకర్, చీటర్ అని అన్నారు. హుజురాబాద్ రైతుల కోసం ఎంత దూరమైనా వెళ్తానని అవసరమైతే వేల మంది రైతులతో గేట్ల వద్దకు వెళ్లి గేట్లు కూడా బద్దలు కొడతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీల్లో కనీసం ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో నెరవేరలేదని రేపటి నుంచి గ్రామాల్లో వాళ్ళు ఎలా తిరుగుతారో చూస్తానన్నారు. రైతులకు నీళ్లు ఇచ్చేదాకా వదిలేదే లేదని, నీళ్లు ఇవ్వకుండా ఊర్లలో తిరుగుతే వీపులు పగిలిపోతాయని హెచ్చరించారు. నీలి ఇవ్వడం చేతగాక కాలేశ్వరం మీద పడి ఏడ్చిన కాంగ్రెస్ నాయకులు కెసిఆర్ బయటకి రాగానే కాలేశ్వరం నుంచి నీళ్లు ఎలా వచ్చాయని ఆయన ప్రశ్నించారు. రైతుల పక్షాన దండం పెట్టి అడుగుతున్నానని ఇంకో తడి కి అవసరమైన నీరు వెంటనే అందించాలని అన్నారు. కెసిఆర్ మీద కోపం ఉన్న లేక బిఆర్ఎస్ నాయకుల మీద కోపం ఉంటే మాపై తీర్చుకోండి తప్ప రైతుల పొట్ట మీద కొట్టొద్దని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఇప్పుడు పండే పంట మీద కాంగ్రెస్ ప్రభుత్వం 500 బోనస్ కలిపి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ దీక్షలో టూరిజం డెవలప్మెంట్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక,శ్రీనివాస్, జమ్మికుంట చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కేడీసీసీ.వైస్ చెర్మన్ .పింగిలి రమేష్ ,ఎంపీపీ లు పావని వెంకటేష్.రేణుక తిరుపతి రెడ్డి .రాణి శ్రీకాంత్ . రాణి సురేందర్ రెడ్డి .జడ్పీటీసీలు బక్క రెడ్డి .కళ్యాణి లక్ష్మణ్ రావు వనమాల సాధవరెడ్డి .పీఏ సి సి చెర్మన్ లు కొండల్ రెడ్డి .సంపత్ రావు పీ సంపత్ .డైరెక్టర్ ఇంద్రసేనా రెడ్డి,సత్యనారాయణ రావు హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మరియు ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు నియోజకవర్గంలోని రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై

## పోలీసుల కొరడా

సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ లగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ వడ్డీ వ్యాపారాం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న 14 మంది పై కేసులు నమోదు చేసి 16,13,000/- నగదు రూపాయలు , 359 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలుచెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దు అని ఎస్పీ గారు కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్ధతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి ,డయల్100 కు పిర్యాదు చేయాలని ఎస్పీ కోరినారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బిఐ నియమ,నిబందనలు, తెలంగ ణా మని లెండింగ్ చట్టంలోని నిబందనల ప్రకారం చట్ట బద్ధంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



## భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాసన్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాసన్ ను శనివారం నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తెలిపారు .నియామక పత్రాన్ని మెట్ పల్లి సీనియర్ అడ్వకేట్ వడ్డేపల్లి శ్రీనివాసన్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు నూతనంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన వడ్డేపల్లి శ్రీనివాసన్ స్వగృహములో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.తనను బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి,తన నియామకానికి సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు రాంప్రసాద్, మిట్టపల్లి కృష్ణమూర్తి , దత్తాత్రేయ ,గుంటుక హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామ టిఆర్ఎస్ నాయకులు కేడీసీసీ చైర్మన్ నరేష్ రెడ్డి, వారి అనుచర వర్గం, మెట్ పల్లి మండలం చౌలమద్ది గ్రామ మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు .కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో చేరారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగారావు పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. అనంతరం కోరుట్ల నియోజక వర్గం ఇన్చార్జ్ నర్సింగరావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ చేసిన మోసాలు కాంగ్రెస్ పార్టీ బయట పెడుతున్నదని వారు జైలుకు పోవడం తథ్యమని అందుకే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందని ప్రజలు నమ్మి గెలిపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇప్పుడు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎంపీగా గెలిపిద్దామని జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని కలిసికట్టుగా అందరం ఏకతాటిపై ఉండి ఆయన గెలుపు కృషి చేద్దామని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నుండి మాజీ సర్పంచులు కార్యకర్తలు అన్ని గ్రామాల కార్యకర్తలు కాంగ్రెస్ లో పార్టీలో చేరుతున్నారని, చేరుతారని అన్నారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ మహేష్ రెడ్డి, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ , బొల్లం రఘు, రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 13న కరీంనగర్లో గ్రాండ్ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్

**కరీంనగర్ విద్యార్థులు ఈసదవకాశాన్ని వినియోగించుకోండి**
**జియో7 ఫ్లై సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్**



కరీంనగర్ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి: ఆకాశమే హద్దుగా విదేశాల్లో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించి డాక్టర్ కావాలని కోరుకునే ఔత్సాహిక విద్యార్థులకు జియో7 ఫ్లై సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈనెల 13న కరీంనగర్ పట్టణంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ కన్వెన్షన్ 3లో "అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్" సెమినార్ ను నిర్వహిస్తున్నట్లు జియో7 ఫ్లై మేనేజింగ్ డైరెక్టర్ ముకర్రం మహమ్మద్ తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖరం మహమ్మద్ ఈ సెమినార్ కు సంబంధించిన పలు వివరాలను వెల్లడించారు. యూఎస్, యూకే, కెనడా, జార్జియా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలలోలోని ప్రముఖ పేరొందిన యూనివర్సిటీలకు సంబంధించిన ప్రతినిధులు ఈ సెమినార్ కు హాజరవుతున్నారని చెప్పారు. కరీంనగర్ చరిత్రలో విదేశీ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధులు నేరుగా ఇలాంటి సెమినార్ కు రావడం మొదటిసారని పేర్కొన్నారు. విద్యార్థులకు సెమినార్ కాగానే స్పాట్ అడ్మిషన్ సౌకర్యం ఉంటుందని, అంతర్జాతీయ స్కాలర్షిప్స్ నాలుగు లక్షల వరకు, తెలంగాణ ప్రభుత్వ విదేశీ విద్య స్కాలర్షిప్ 20 లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పిస్తున్నామన్నారు. ఎంబిబిఎస్ చదవాలనుకునే విద్యార్థులు జార్జియాలోని ప్రముఖ ప్రభుత్వ యూనివర్సిటీ "ఎస్ఈయు" ప్రతినిధులు హాజరవుతున్నారని చెప్పారు. ఇందులో నీట్ ఉత్తీర్ణులు అయిన వారు, నీట్ ఉత్తీర్ణులు కాని వారికి ఎంబీబీఎస్ లో అడ్మిషన్ దొరుకుతుందన్నారు. ఎంబిబిఎస్ చదివే విద్యార్థులకు జార్జియా దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలో ఒక ఏడాదికి రూ.4.50 లక్షలు మాత్రమే ఉందని, ఇంటర్ లో 82% పైగా ఉత్తీర్ణులైన వారికి ఒక సంవత్సరం పాటు ట్యూషన్ ఫీజు మినహాయింపు ఉంటుందని, ఈ యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు 15వందల యుఎస్ డాలర్ల మెడికల్ కిట్ లేదా ల్యాప్ టాప్ ఉచితంగా అందిస్తున్నామన్నారు. కెనడా ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కు సంబంధించి, కెనడాలోని ప్రముఖ యూనివర్సిటీలకు చెందిన ప్రతినిధి బృందం వస్తుందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంబిబిఎస్ విద్యను అభ్యసించాలనే తపన కలిగిన విద్యార్థులు ఈ సెమినార్ కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ అబ్రాడ్ ఎడ్యుకేషన్ ఫెయిర్ కు హాజరయ్యే వారికి ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని పూర్తిగా ఉచితమని చెప్పారు. మరిన్ని వివరాలకు ముకరం మహమ్మద్ 8818810711 కు సంప్రదించాలని కోరారు.

### బి ఆర్ ఎస్ నాయకులు చేస్తున్న ధర్నా రైతులపై

# ప్రేమతోనా తమ ఉనికిని కాపాడుకోవడానికా?

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలపతి రెడ్డి , అల్లూరి మహేందర్ రెడ్డి**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) :బి ఆర్ఎస్ నాయకులు చేస్తున్న ధర్నా రైతులపై ప్రేమతోనా లేక ఉనికిని కాపాడుకోవడానికేనా అని మెట్ ప ల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి జలపతి రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి లు పేర్కొన్నారు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కోరుట్ల ఎమ్మెల్యే చేస్తున్న దీక్ష రైతులపై ప్రేమతోనా లేదా తన ఉనికిని కాపాడు కోవడానిక అని రైతులకు అనుమానం వస్తుందన్నారు. ఎందుకంటే రైతులపై ప్రేమ ఉంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు రైతు ధాన్యం అమ్ముకునే సమయంలో క్వింటాలకు 10 నుంచి 15 కిలోలు వద్దు కట్ చేస్తే సప్పుడు చేయని ఆనాటి ఎమ్మెల్యే,ఇప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే నేడు రైతులు వరి పంట పొలాలు ఎండిపోతున్నాయని గగ్గోలు పెడుతున్నారు. ఎక్కడ వరి పొలాలు ఎండిపోయాయి గత ఆరు నెలల నుండి వర్ష బావ పరిస్థితులతో రైతులు అల్లాడుతుంటే ఉన్న ఎస్సారెస్పీ వాటర్ ను ఒక క్రమ పద్ధతులో ఇస్తూ ఏప్రిల్ 4 వరకు వాటర్ ఇవ్వడం జరిగింది. కానీ నేడు ఎస్సారెస్పీలో కేవలం 12 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని, అయినా గాని రైతులు ఇక్కడ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విప్ అడ్లూరి లక్ష్మణ్, ఆది శ్రీను, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు,లు అధికారులతో మాట్లాడి నీళ్లు ఇప్పించడం జరిగింది. అదేవిధంగా రైతులపై ప్రేమ ఉన్నట్టు ఎమ్మెల్యే రుణమాఫీ అంటున్నడని ప్రభుత్వం వచ్చి 100 రోజులు కాలేదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ పోతుంది. కచ్చితంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తదన్నారు. అదేవిధంగా రైతులకు వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి 500 ఇస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అదేవిధంగా కరెంటు కోతలు అంటున్నారని ఎక్కడ కరెంటు పోయిందన్నారు. కరెంటు లేక ఏ ఒక్క రైతు పంట ఎండిపోయిన ఇప్పటికే రైతులు రోడ్డు మీదికి ఎక్కి గగోలు పెడుదురు. మీరు మీ నాయకత్వాన్ని కాపాడుకోవడానికి చేస్తున్నారే తప్ప రైతులపై ప్రేమతో కాదని ఈ సందర్భంగా వారు పేరుకున్నారు. ఈ సమావేశంలో కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ నరేష్ రెడ్డి, ఎంపిటిసి గూగుల్ సురేష్, గౌడ్ మాజీ సర్పంచ్ నల్లబాబురెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, రెడ్డి బొల్లం రఘు, కిషన్ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, గంగాధర్, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# మెట్ పల్లిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారం పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రైతు దీక్ష కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని మాట్లాడారు.పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతులకు తక్షణమే రుణమాఫీ చేసి వెంటనే వారికి బోనస్ చెల్లించాలన్నారు.కాంగ్రెస్ అధికారంలో కీ రాగానే ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి నాలుగు నెలలు గడుస్తున్నా ఇచ్చినా హామీలను తుంగలో తొక్కి మర్చిపోయి. రైతుల ప్రభుత్వం అని మాయ మాట లు చెప్పుకుంటూ నీళ్లు ఉన్న వదలకుండా పంటలు ఏండకొట్టి కరెంట్ ఉన్న ఇవ్వకుండా. కుంటి సాకులు చెపుతు 209 మంది రైతులు చని పోయిన పరమర్శించ కుండా మాది రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటూ.. సిగ్గులేకుండా ఐపి ఏల్ మ్యాచు నవ్వుకుంటూ చూస్తివని ముఖ్య మంత్రిని ఎద్దేవా చేశారు. రైతుల ఉసురు ఊరికే పోదు.ఇప్పుడు మల్ల ఒక నాటకం మొదలు పెట్టి.మళ్ళీ మేనిఫెస్ట్ పెట్టి మల్ల రైతులను మోసం చేయాలనీ చూస్తున్నారు కానీ రైతులందరికి మీ మోసపు ముసుగు తెలిసిపోయిందన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మీకు తగిన గుణపాఠం చెప్పేందుకు రైతులు సిద్ధంగా వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయి రెడ్డి టిఆర్ఎస్ నాయకులు ఆకుల రాజారెడ్డి సంజీవ్ శ్రీనివాస్ గౌడ్ లతోపాటు ఆయా గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## అంగన్వాడీల ద్వారా పిల్లల్లో ఏకాగ్రత

కొడిమ్యాల,ఏప్రిల్ 06,(ప్రజాజ్యోతి):అంగన్వాడీల ద్వారా పిల్లల్లో మానసిక,శారీరక అభివృద్ధితో పాటు ఏకాగ్రత పెరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉమ అన్నారు.కొడిమ్యాల మండలం బోల్లెంచెరువు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన ఈసీసీఈ,గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు హాజరై మాట్లాడుతూ అంగన్వాడీకి పిల్లలను పంపడం ద్వారా మానసిక,శారీరక పరిపక్వతతో పాటు ఏకాగ్రత పెరిగి తద్వారా పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి సరైన మార్గంగా ఫ్రీ స్కూల్ ఉపయోగపడుతుందని అన్నారు.మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పకుండా అంగన్వాడీలకు పంపాలని ఈ సందర్భంగా సూచించారు.అంగన్వాడీ టీచర్ లత,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉగాది రంగస్థలం నృత్య కేలి కార్యక్రమ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి లలిత కళా సమితి వారి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నృత్య కేలి కార్యక్రమం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం తెలంగాణ మొదటి పాత్రికేయుడు న్యూస్ రీడర్ స్వర్గీయ శాంతి స్వరూప్ అకాల మరణం ఎంతో బాధాకరమని ఆయన ఆత్మ శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.లలిత కళా సమితి అధ్యక్షులు మట్టెల గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు ఆదివారం ఎస్సారెస్పీ గార్డెన్ లో శాస్త్రీయ జానపద నృత్యాలు కళా నాట్య విన్యాసాలు ఉంటాయని,కార్యక్రమాన్ని కళాకారులు కళాభిమానులు కళాపోషకులు అందరూ వచ్చి వీక్షించాలని కోరుతున్నామన్నారు.ఇందులో సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. సన్మాన గ్రహీతలు తిరు కోవెల లక్ష్మణ స్వామి, ప్రముఖ కళాకారులు,సినీ నటులు గోదురు మురళి కి సన్మానం ఉంటుందన్నారు. పట్టణ గ్రామీణ ప్రజలు వచ్చి ఈ కార్యమాన్నితిలకించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మట్టెల గంగాధర్ నవీన్ కుమార్ ,కోటగిరి చైతన్య ,మగ్రి భాస్కర్, శివానందం తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాసన్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా వడ్డేపల్లి శ్రీనివాసన్ ను శనివారం నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు తెలిపారు .నియామక పత్రాన్ని మెట్ పల్లి సీనియర్ అడ్వకేట్ వడ్డేపల్లి శ్రీనివాసన్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు నూతనంగా బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధిగా నియామకమైన వడ్డేపల్లి శ్రీనివాసన్ స్వగృహములో కలిసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.తనను బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షునికి,తన నియామకానికి సహకరించిన బిజెపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి, సీనియర్ నాయకులు రాంప్రసాద్, మిట్టపల్లి కృష్ణమూర్తి , దత్తాత్రేయ ,గుంటుక హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శనివారం భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు .రామగుండం కార్పొరేషన్ జనగామ లో జరిగిన కార్యక్రమానికి భారతీయ జనతా ఆ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1951లో జన సంగ్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ దీన్ దయాళ్ ఉపాధ్యాయ స్థాపించిన రాజకీయ పార్టీ 1980లో భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందినట్లు చెప్పారు.మొదటి జాతీయ అధ్యక్షుడిగా అటల్ బీహార్ వాజ్ పాయ్ సుపరిపాలను అందించినట్లు గుర్తుచేశారు.రాబోయే పార్లమెంటు ఎలక్షన్ లో కూడా కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ఈ దేశంలో నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రి చేయడంలో రాష్ట్ర ప్రజలందరూ పాలుపంచుకోవాలని కోరారు.64 అధ్యక్షులు ఇరుగురాల శివకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ 64 బూతు అధ్యక్షులు బీమా సుధీర్ 67 బూతు అధ్యక్షులు గుండబోయిన సతీష్ పుల్లూరి మహేందర్ గుండబోయిన పృథ్వీరాజ్ ,గుండబోయిన పైడిత రాజ్, చిలకల రాజకుమార్, జనగామ బానేష్ ,రుద్రపట్ల నిఖిల్ ,సొక్కుల తిరుపతి పాల్గొన్నారు.

# టాస్క్ భవనం ఆధునీకరించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –06: టాస్క్ భవనానికి కార్పొరేట్ లుక్ వచ్చేలా ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్క్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, టాస్క్ భవనం ఆధునిక లుక్ తో ఉండే విధంగా తీర్చిదిద్దా లని, టాస్క్ భవనంలో శాస్త్రవేత్తలు, ఔత్సాహిక వేత్తలకు సంబంధించిన స్ఫూర్తిదాయకమైన పేయింటింగ్స్ వేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. టాస్క్ భవనంలో కిటికిల వద్ద గ్లాసెస్, ఏ.సి, ఫ్యాన్ లు, లైట్ లు, దోమల మెష్ ఏర్పాటు చేయాలని, టాస్క్ భవనం ప్రాంగణాన్ని నిర్దేశించుకొని కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. కాంపౌండ్ వాల్ లోపల టాస్క్ భవన ప్రాంగణంలో గార్డెనింగ్, టాయిలెట్ లు ఏర్పాట్లు చేయాలనీ, బయట ఉడెన్ టేబుల్స్ ఏర్పాటు చేయాలని, ఉడెన్ టేబుల్స్ శిక్షణా తరగతుల నిర్వహణకు ఉపయోగపడే విధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 16 రీడింగ్ రూమ్ ల నుండి విద్యార్థులను టాస్క్ కేంద్రానికి అనుసంధానించేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని, ప్రతి రీడింగ్ రూమ్ నుంచి కనీసం 20 మంది విద్యార్థులను గుర్తించి వారికి టాస్క్ ద్వారా బ్యాచ్ ల వారీగా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తామని అన్నారు. అనంతరం మండల సమాఖ్య భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఫైలింగ్ పకడ్బందీగా చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా టాస్క్ మేనేజర్ గంగా ప్రసాద్, ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నరసింహ చారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –06:ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 గంటల నుండి 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని అన్నారు. ఆశ, ఎ.ఎన్.ఎం.ల వద్ద, అంగన్ వాడీలలో ఓ.అర్.ఎస్. ద్రావణం అందుబాటులో ఉంచామని. పి.హెచ్.సి. ల యందు ఓ.ఆర్.ఎస్. ద్రావణం, ఐ. వి. ఫ్లూయిడ్స్ అందుబాటులో ఉంచామని అన్నారు.చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు. వేడి ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలనీ, వంట ప్రదేశాన్ని తగినంతగా గాలి, వెలుతురు ఆడడానికి తలుపులు, కిటికీలను తెరవాలని, ఆల్కహాల్, టీ, కాఫీ, కార్బోనేటెడ్ శీతల పానీయాలు, పెద్ద మొత్తంలో చక్కెరతో కూడిన పానీయాలను నివారించాలని, ఇవి వాస్తవానికి ఎక్కువ శరీర ద్రవాన్ని కోల్పోవడానికి లేదా కడుపు నొప్పికి దారి తీయవచ్చని అన్నారు. అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట, దాహం, బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్ళడం లేదా 108కు ఫోన్ చేయాలని కోరారు. అదే విధంగా వీరికి సహాయం అందువరకు చల్లని ప్రదేశానికి తరలించాలని, చల్లని నీటితో శరీరాన్ని తుడవాలనీ, వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని డి.ఎం.అండ్ హెచ్. ఓ. ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖని లో బి ఆర్ ఎస్ రైతు నిరసన దీక్ష

### ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి
### మాజీ ఎమ్మెల్యే కోరుకంటి



గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర రైతాంగం దిక్కుతోచని స్థితిలో అరిగోస పడుతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి టిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ హై కమాండ్ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం ప్రధాన చౌరస్తాలోని కార్యాలయంలో రైతు నిరసన దీక్ష చేపట్టారు. సందర్భంగా చందర్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో రైతు కంటి నిండా నిద్రపోయేవాడని.. రాష్ట్రంలో ధాన్య రాసులు, జలసిరులు విలసిల్లాయని అన్నారు. పదేళ్ల కాలంలో రాష్ట్ర రైతాంగానికి ఎలాంటి కష్టాలు,ఇబ్బందులు లేకుండా కెసిఆర్ పాలన కొనసాగించారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసినా ఎండిన పంట పొలాలు, ఇంకిన బోరు బావులతో రాష్ట్ర రైతాంగం దిగ్గుతోచని స్థితిలో ఉందని కోరుకంటి చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరు లేక, నాణ్యమైనా కరెంటు లేకపోవడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలు ఉద్యమ బాటలో పాల్గొంటున్నారని అన్నారు. పచ్చి అబద్దాలతో మోసాలతో గద్దెక్కిన కాంగ్రెస్ ప్రజలకు, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎండిపోయిన పంట పొలాలను అంచనా వేసి రైతులకు రూ.25వేల నష్టపరిహారం అందజేయాలని, ప్రకటించిన రూ.500 బోనస్ను ఆయన డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ, రైతుబంధు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కెసిఆర్ రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి రైతుల జీవితాల్లో వెలుగులు నింపితే.. కాంగ్రెస్ ప్రభుత్వం చీకటిమయం చేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రైతాంగానికి టిఆర్ఎస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి స్వామి, కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, కార్పొరేటర్లు పెంట రాజేష్, కన్నూరి సతీష్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, ముధం శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని, జంగంపల్లి సరోజన, అయిత శివకుమార్, ఎన్వి. రమణ రెడ్డి, బాదే అంజలి, అంతర్గం జడ్పిటిసి ఆముల నారాయణ, మట్ట లక్ష్మి , నాయకులు మాదాసు రామ్మూర్తి, పర్లపల్లి రవి, పిల్లి రమేష్, జేవిరాజు, మెతుకు దేవరాజ్, నారాయణదాసు మారుతి, చల్లగురుగుల మొగిలి, కాల్వ శ్రీనివాస్, జక్కుల తిరుపతి, బొడ్డుపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై కఠిన చర్యలు తప్పవు

**మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ సార్**

జమ్మికుంట,ఏప్రిల్06( ప్రజా జ్యోతి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతినగర్ లో గల సర్వేనెంబర్ 887లో గల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారన్న ఫిర్యాదుతో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు అధికారులు అక్రమంగా వేసిన షెడ్ ను తొలగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించుకోవడం, నిర్మాణం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా ఎవరు ఆక్ర మించుకున్న ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ భూములలో ఆన్ లైన్ లో టీఎస్ బిపాస్ లో అనుమతి అప్లై చేసి వారం రోజుల వ్యవధిలోనే పర్మిషన్ పొందగలరన్నారు. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే వాటిని మున్సిపల్ ఆధ్వర్యంలో కూల్చి వేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్, టీపీస్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

ఇల్లంతకుంట ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి )భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండ లంలోని తెనుగువాని పల్లె గ్రామ 269 బూత్ అధ్యక్షులు పినికాసి అనిల్ ఆధ్వర్యంలో జెండా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షుడు నాగ సముద్రాల సంతోష్ హాజరయ్యారు. కార్యక్రమంలో కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పినికాసి అనిల్ ,నాగ సముద్రాల సంతోష్ లను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పినికాసి అనిల్,నాగ సముద్రాల సంతోష్ మాట్లాడుతూ మండలంలోని భారతీయ జనతా పార్టీ నాయ కులకు, కార్యకర్తలకు పార్టీ అభిమానులకు అందరికి 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అత్యధిక పార్టీ సభ్యత కలిగినటువంటి పార్టీ అని. ఇంకా సభ్యత్వం లేకున్నా కోట్లలో ప్రజలు పార్టీ కోసం పని పనిచేస్తున్నారని.భారతీయ జనతా పార్టీ ఏకాత్మ జాతీయ వాదంతో దేశ ప్రగతి కోసం,దేశ రక్షణ కోసం పాటుపడుతూ భారతదేశాన్ని విశ్వ గురువుగా మోడీ నిలుపుతూ నిరంతరం దేశ అభివృద్ధి కోసమే పనిచేస్తున్న నాయకత్వం కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. అన్ని రంగాలలో దేశాన్ని అభివృద్ధి పతంలో నడి పించిన మోడీ పాలలననే దేశ ప్రజలు కోరుకుంటున్నారని మళ్ళీ మూడవసారి నరేంద్ర మోడీ ప్రధాని అవతారన్నారు. కరీంనగర్ పార్లమెంట్లో బండి సంజయ్ పైన ప్రజలు అభి మానంతో రెండు లక్షల పైగా ఓట్ల మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ గత నిరంకుశ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్ద దించడం బండి సంజయ్ పోరాటపటిమతోనే సాధ్యమైనది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వార కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకొచ్చిన ఘనత బండి సంజయ్ కుమార్ దే అన్నారు. బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఎంతటి విష ప్రచారాలు చేసిన ప్రజలు ఆ రెండు పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ లు అవినీతి పార్టీలు, కుటుంబ పార్టీలు అన్నారు. ఒక సాధారణ వ్యక్తి కూడా దేశ ఉన్నత పదవులను చేపట్టొచ్చు అని నిరూపించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లంకోజ్ చంద్రం, బూత్ కార్యవర్గ సభ్యులు కీసరి శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్, కీసరి రాజు, కీసరి పవన్,పబ్బతి విజయ్ లు తదితరులకు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం

ముస్తాబాద్ ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పక్ష నేతగా వడగండ్ల వానతో పంటలు నష్ట పోయిన రైతులను పరా మర్శించడానికి వచ్చిన కెసిఆర్ మాట్లాడే మాటలను చూస్తే ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి,వరంగల్ లో రైతుల మీద లాటి ఛార్జ్ చేపించి,వడగళ్ల వాన వల్ల రైతులు పంట నష్టపోతే వారికి నష్ట పరిహారం ఇవ్వలేని కెసిఆర్ ఇప్పుడు రైతుల మీదా కపట ప్రేమ తో మాట్లాడుతున్నాడు అన్నారు.తె లంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినప్పుడు 1600 కోట్ల రూపాయలు మిగులు బడ్జెట్ ఇస్తే ఇప్పుడు తెలంగాణ ను అప్పుల పాలు చేశారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చాక కాళేశ్వరం గురించి ప్రజలకు తెలియాలి అని ప్రతిపక్ష నాయకులను రమ్మంటే మొకం చాటేసారన్నారు.ఇప్పుడు రైతులను అడ్డుపెట్టుకొని



రాజకీయం చేస్తున్న తండ్రీ కొడుకు,అల్లుడు అర్ధం లేకుండా మాట్లాడుతున్నారు.ఇలా ఇష్టానుసారంగా మీరు మాట్లాడితే ఇక నుండి ఊరుకోమని,కాంగ్రెస్ పార్టీ మాకు నేర్పిన సభ్యత అడ్డు వస్తుంది అన్నారు.కాంగ్రెస్ వచ్చింది కరువు వచ్చింది అని అర్థం లేని మాటలు తండ్రి, కొడుకు,అల్లుడు మాట్లాడుతున్నారు అన్నారు. ఎన్నికలు రాక ముందే,మా కాంగ్రెస్ ప్రభుత్వం రాకముందె కాళేశ్వరంలో నీటిని కిందికి వదిలారు లేకుంటే డ్యాం పోతుంది అని అలా చేశారు.మీరు గతంలో చెప్పిన పది వేలు ఇస్తా అని ఇచ్చినవా ఇప్పుడేమో రైతుల కోసం మాట్లాడుతున్నావు అని మండి పడ్డారు.రైతులకు ఉచిత కరెంటు ఇచ్చాం,అది కాంగ్రెస్ వల్లనే అయ్యింది.ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమిలు అన్ని నేరవెస్తుంటే నీకు ఒక్క సీటు రావటం లేదు అని తెలిసి ఇప్పుడు అసభ్యతగ మాట్లాడుతున్నావ్ మేము మాట్లాడవచ్చు అరేయ్ మీరు వున్నప్పుడు ఏమి చేసినారు అని అడగవచ్చు కానీ సభ్యత కాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి,పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎస్సీ,బీసీ సెల్ అధ్యక్షులు తలారి నర్సింలు, శీల ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు రంజాన్ నరేష్,తాళ్ళ విజయ్ రెడ్డి,సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎదునూరి భానుచందర్,మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య,పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షుడు అనమేని రాజు,కొండాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గంత రాజు, సీనియర్ నాయకులు వెలుముల రాంరెడ్డి,ఉచ్చిడి బాల్ రెడ్డి,మాదాస్ అనిల్,దికొండ దశరథం,మిడిదొడ్డి భాను,కర్ణాకర్,దేవిరెడ్డి,నవీన్,వంశిగౌడ్,సత్యం,రాజ నర్సు తదితరులు పాల్గొన్నారు.

## పనివేళల్లో మార్పు చేయాలని ఐ ఎన్ టి యూ సి వినతి



గోదావరిఖని, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) సింగరేణి ఆర్ జి వన్ ఓసిపి 5 లో కార్మికుల పనివేళలో మార్పు చేయాలని ఐఎన్టియుసి విజ్ఞప్తి చేసింది శనివారం యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఓసిపి పై మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు.కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కరించాలని విన తిపత్రంలో ఒక విజ్ఞప్తి చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా పని గంటల వేళలు మార్చాలని, రెస్ట్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని, మహిళా కార్మికులకు పని ప్రదేశాలలో సరైన వసతులు కల్పించాలని, క్వారీలో దుమ్ము ,ధూళి లేవకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని, నూతన డంపర్లు, డోజర్లు, శావల్సు ,గ్రేడర్స్, డ్రిల్స్ కొనుగోలు చేయాలని ఇతర సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకో వాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఐ ఎన్ టి యు సి ఆర్ జీ1 వైస్ ప్రెసిడెంట్ కచ్చకాయల సదానందం, పోతర వేన సమ్మయ్య ,నీరటి సాగర్ ,ఆర్ దేవేంద్ర చారి, ఎల్ ఆంజనేయులు, సుధాకర్ రెడ్డి, కందికట్ల సమ్మయ్య, టి అంజయ్య ,మంథని సంపత్, బద్రి శంకర్ ,ఎం కుమార్ ,తాళ్ల కుమార్, మధు ,నీలం వెంకన్న, జోగులనంబయ్య, పాల్ ,సిహెచ్ రమేష్ ,పి అశోక్, కే తిరుపతి, రమేష్ ,రాజేశం, మేడి నాగేష్, పెద్దెల్లి ప్రవీణ్, కే.రాజన్న ,శివ ఆనంద్ ఉన్నారు.



## యువజన కాంగ్రెస్ 4, 5వ వార్డుల అధ్యక్షులుగా ఎండీ చాంద్, ఎస్కే అర్ఫస్

సిరిసిల్ల, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని 4వ వార్డు యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండి చాంద్, 5వ వార్డు అధ్యక్షునిగా ఎస్కే అర్ఫస్ లను యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిందం శ్రీనివాస్ శనివారం నియమించారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిమల్ల భాను చేతుల మీదుగా నియమక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ ఆకేని సతీష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు హైమద్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి): మండల పరిధిలోని సిరికొండ అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడు కలను నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాధిక సూచనల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ టీచర్లు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు పైబడిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పిం చేందుకు ప్రభుత్వం గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహిస్తుంద న్నారు. అంగన్ వాడీ కేంద్రంలో మూడు సంవత్సరాల వయస్సు నుంచి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాల చదువుకు సంసిద్ధమై వెళ్తున్న సందర్భంగా పిల్లలు ఇప్పటివరకు నేర్చుకున్న చదువుతో పాటు ఆటలు, పాటలు, కథల పరంగా వారి ప్రతిభ గుర్తించి ప్రగతి పత్రాలను అందజేశారు. మూడు సంవ త్సరాలు నిండిన పిల్లలను అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని పిల్లలకు పాలు, గుడ్లు, బాలామృతం,



పౌష్టికాహారం అన్ని విధాలుగా అందిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ టీచర్లు ప్రతిభ, సునంద, సామలత, సువర్ణ ఆమాలు, లక్ష్మి, గంగు, లక్ష్మి, ఏ. ఎన్.ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్త అన్నపూర్ణ, ఎం.ఎల్. హెచ్.పి మమత, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా ఈసీసీఈ డే



కోరుట్ల ఏప్రిల్ 6 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని పలు అంగన్వాడి కేంద్రాల్లో ఈ సి సి ఈ డేను నిర్వహించారు. శనివారం పట్టణంలోని భీముని దుబ్బ ల గల రహమత్ pura-1,2, భీముని దుబ్బ-1,2, హాజీపుర కేంద్రాలలో నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలలో విద్యాభ్యాసం చేసిన చిన్నారులను గుర్తించి వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కల్వ కోట ప్రేమలత, చింత అరుణ, అన్నం లక్ష్మీ, శీలం హిమగిరి, చోడ పుష్పలత మరియు ఆయాలు పిల్లలు పాల్గొన్నారు.

# పార్టీ పతాకాన్ని ఎగరవేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ లో నివాసం వద్ద పార్టీ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపిలో పనిచేస్తున్నందుకు గర్వకార ణంగా ఉందన్నారు. రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు వరుసగా రెండు పర్యాయాలు కేంద్రంలో అధికా రంలో ఉండే స్థాయికి ఎదిగిందన్నారు. ముచ్చటగా మూడోసారి కూడా 400 సీట్లు కైవసం చేసుకుని బిజెపి కేంద్రంలో అధికారంలోకి రానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం హుజూరాబాద్ పట్టణంలోని 49,50, 51 52 బూత్ శక్తి కేంద్ర ఇన్చార్జి తూర్పాటి



రాజు యాంసాని శశిధర్ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ కార్యక్రమం జరిగింది. మరియు పట్టణం లో పలు పోలింగ్ స్టేషన్ పరిధిలో కూడా బూత్ అధ్యక్షులు పార్టీ పతాకాన్ని ఎగురవేసి టిఫిన్ బైటక్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో హుజురా బాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ తూముల శ్రీనివాస్ మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లెపు రేణుక పట్టణ ఉపాధ్యక్షులు అంకటి శ్రీనివాసు తిప్పబత్తిని రాజు పోతుల సంజీవ్ కొలిపాక వెంకటేష్ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు బొరగాల సారయ్య కొలిపాక వెంకటేష్ మహిళ మోర్చా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రమాదేవి, భూత్ అధ్యక్షులు దేవేంద్ర రేణుక ,రజిత నాగరాజు కుసుమ సమ్మయ్య నీలం రవీందర్ తూర్పాటి రాజశేఖర్ తూర్పాటి రాజకుమార్ పురాణం శ్రీనివాస్ రమేష్ పర్థం సాయి గంధం సారయ్య నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.



## ఘనంగా భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ఏప్రిల్ 6(ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు మెర్గు అంజాగౌడ్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ 44వ ఆర్భివాదినోత్సవ వేడుకలను పార్టీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్,ముస్తాబాద్ పట్టణ అధ్యక్షుడు మెంగని మహేందర్,ఫ్యాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వరి వెంకటేష్,జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి బాద నరేష్,చిట్నేని శ్రీనివాసరావు, గోపి,దీటి సత్తయ్య,సత్యం, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుగూడ జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు



రుద్రంగి ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి: హైదరాబాద్ తుక్కుగూడ లో తలపెట్టిన తెలంగాణ జన జాతర సభకు రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.. వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడనికి రాహుల్ గాంధీ వస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద తరలి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బలగం చాటి చెబుతామన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఎలాగైతే కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందో అలాగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఇచ్చే ఐదు గ్యారంటీలను కూడా అమలు చేస్తుందని అన్నారు.ప్రజలు ప్రతిపక్ష బిఆరెస్ బిజెపి నాయకులు చెప్పే అబద్ధపు ప్రచారాలను వినకుండా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను బారి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కిక్ బాక్సింగ్ పోటీలు..




సిరిసిల్ల టౌన్: ఏప్రిల్ 6(ప్రజా జ్యోతి) సిరిసిల్ల పట్టణంలో స వెంకంపేట సాయి కృష్ణ ఫంక్షన్ హాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా స్పోర్ట్స్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాక్సింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పోటీలకు వివిధ మండలాల నుండి 100 మంది విద్యార్థినీ విద్యార్థులు కెడేట్, సబ్ జూనియర్, జూనియర్ ,సీనియర్ విభాగాలలో పాల్గొని బంగారు ,వెండి, కాంస్య పథకాలు గెలుపొందారని అధ్యక్షులు అక్కనపెల్లి వినోద్ ప్రధాన కార్యదర్శి వొడ్నల శ్రీనివాస్ తెలిపారు. ఈ పోటీలలో విజేతలై బంగారు పథకాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులు మే 1,2 న వనపర్తి లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ప్రధాన కార్యదర్శి వొడ్నల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్ లు ఎనగందుల శ్రీనివాస్, మాస్టర్ దివ్య మాస్టర్ ప్రియాంక అలాగే రెఫరీలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవం



మానకొండూరు ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) మానకొండూరు మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ భారతమాత చిత్రపటానికి పూలమాలవేసి, పార్టీ పతాకాన్ని ఎగరవేసి, స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్పేయి తొలి అధ్యక్షుడిగా 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటికీ 44 సంవత్సరాల అయిందని పేర్కొన్నారు. 1989లో పార్టీ బలపడి వాజ్పాయ్ మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని చేపట్టారని అన్నారు. 1999 నుండి 2004 వరకు అనేక ఇతర పార్టీల మద్దతుతో కలిసి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిచిందన్నారు. అనంతరం 2014 వరకు ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించిందని తెలిపారు. 2014 నుండి నేటి 2024 వరకు నరేంద్ర మోడీ ప్రధానిగా రెండుసార్లు వరుసగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రపంచ దేశాల సరసన ముందు వరుసలో నిలబెట్టారని అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నా భాజపా 400 స్థానాలకు పైగా గెలుచుకొని ముచ్చటగా మూడవసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని నిలబెడుతుందని ధీమా వ్యక్తం పార్టీ శ్రేణులకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజె మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శులు కంది రాజిరెడ్డి, సొన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, కోశాధికారి మీసా రమణయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు మార్గ సుమతి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మాచర్ల కోటేశ్వర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్ నాయకులు నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్, కౌటం సతీష్, పిట్టల నరేష్, బండారి హరీష్, వైద వైదిక్ రావు, వాంగల విశ్వవర్ధన్, కోండ్ర సురేష్, గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బీజేపీ మండల నాయకులు మట్ట పవన్ రెడ్డి**



జమ్మికుంట, ఏప్రిల్6( ప్రజా జ్యోతి): భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు..ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ దేశంకోసం ధర్మంకోసం నమ్మిన సిద్దాంతం కోసం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి,దేశం ప్రథమం, పార్టీ ద్వితీయము తర్వాత వ్యక్తిగతం అని నమ్మి ఎలాంటి పదవులు, డబ్బుకి ఆశ పడకుండా పార్టీ సేవలో పునీతులవుతున్న తోటి కార్యకర్త మిత్రులకు ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన టిఫిన్ బైటక్ కార్యక్రమంలో చర్చిస్తూ రాబోయే ఎంపీ ఎలెక్షన్ లో బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం ప్రతి బూత్ లో కేంద్ర ప్రభుత్వం విజయాలను పథకాలను వివరిస్తూ వారి గెలుపు కోసం కృషి చేయాలనీ పిలుపునిచ్చారు..రాబోయే ఎలెక్షన్ లో 400కన్నా ఎక్కువ స్థానాలను బీజేపీ కైవసం చేసుకొని చరిత్ర సృష్టిస్తుందని భవిష్యత్ లో సంచలన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు మంచిపాలన అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,మట్ట బాల్ రెడ్డి,బండి రాజు,దురిషెట్టి ఓంకార్,మట్ట సుధాకర్ రెడ్డి,దేవునురి కిరణ్,పోలు సంపత్, బుర్ర మల్లయ్య,బండి భాస్కర్,బచ్చలి అశోక్,బచ్చలి అనిల్,కొత్తగట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ వేడుకలు



వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో శనివారం భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ బిజెపి కార్యాలయంలోపార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలతో వాజిపాయ్,అద్వానీ చూపించిన మార్గంలో ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్నారని, జెపి నడ్డా, అమిత్ షా నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దేశాన్ని అవినీతిరహితమైన, అభివృద్ధే లక్ష్యంగా ప్రపంచ దేశాల్లో భారత్ ను విశ్వాగురువుగా తీర్చిదిద్ద దానికి నిరంతర కృషిచేస్తున్నారని కొనియాడారు. ప్రజల మద్ధతుకార్యకర్తల కృషి ఎల్లవేళలా ఉండాలని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలంగుర్తుపై ఓటేసి భారీ మెజారిటీ తో బండి సంజయ్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, పిన్నింటి హనుమండ్లు, చందనం సత్యనారాయణ, మనోజ్, రాహూల్, నర్సయ్య బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై శిక్షణ

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి):యాసంగి-2023-24 సీజన్ కి సంబందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఏపీఎంలు, కేంద్రాల ఇంచార్జీలు, బుక్ కీపర్లు, కమిటీ సభ్యులకు శనివారం శిక్షణ ఇచ్చారు. డీఆర్డీఓ కార్యాలయానికి కేటాయించిన వరి ధాన్యం (44) కొనుగోలు కేంద్రాల నిర్వహణ పై డీఆర్డీఓ శేషాద్రి మాట్లాడారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ప్యాడీ క్లీనర్ ద్వారా పట్టిన ధాన్యాన్ని సంబందిత ఏఈఓ సర్టిపై చేసి ధాన్యమును మాత్రమే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అలాట్ చేసిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రములో ఎటువంటి సమస్యలు రాకుండా, సజావుగా సాగేలా చూసుకోవాలని, షిప్ట్ చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఓపీఎంఎస్ లో సవరించిన విధానం ఆధారంగా కొత్తగా ప్రవేశ పెట్టినటువంటి ఏయ్ రీష్ రైతు వారీగా నమోదు చేయాలని, తాగునీరు, నీడ సౌకర్యం ఉండేలా చూడాలని వివరించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల డీఎం జితేంద్ర ప్రసాద్, అదనపు డీఆర్డీఓ జీ శ్రీనివాస్, డీపీఎం పాపారావు, జిల్లా సమాఖ్య అధ్యక్షులు సరిత - జిల్లా సమాఖ్య కార్యదర్శి రజిత, సివిల్ సప్లై కార్యాలయం సిబ్బంది నాగాచారి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ గురుకుల డిగ్రీ విద్యార్థులకు ఉచిత మోటివేషన్ తరగతులు



వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): వేములవాడలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలి అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలు సులభంగా గుర్తుంచుకోడానికి కావలసిన మెమరీ టెక్నిక్ లు ఉదాహరనాలతో వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదుగాలంటే ఆలోచన విధానాన్ని పెంపొందించుకోవాలని, ఆలోచనలను ఆచరణలో పెట్టె విధానాలను కథలతో వివరించారు. విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. జీవితంలో గొప్పగా ఎదుగాలంటే తమకు ఉన్న సమయాన్ని ఏ విదంగా ఉపయోగించుకోవాలో వివరించారు. విద్యార్థులు తమలో ఉన్న టాలెంట్ ఏంటో గుర్తించి దానిమీద ఫోకస్ పెడితే ఎన్నో అద్భుతాలు సాధించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామలతో పాటుగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని, వెంకట్రావుని, తిరుపతిని ఘనంగా సత్కరించారు.



## వైభవోపేతంగా రాములోరి కళ్యాణం

**ఆర్డిఓ రాజేశ్వర్**

వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): ఈ నెల 9వ తేదీ నుండి 17వ తేదీ వరకు రాజన్న ఆలయంలో నిర్వహించే శ్రీరామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అశేష భక్త జనానికి చేయవలసిన ఏర్పాట్లపై శనివారం స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ అధ్యక్షతన చైర్మన్ గెస్ట్ హౌస్ లో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులచే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ వారిచే రథోత్సవం, అన్ని ఇతర ప్రముఖ ప్రదేశాలలో కల్యాణ వేదిక వద్ద శాంతి భద్రతల నిర్వహణకు ఏర్పాట్లు చేయుటకు, వైద్య, ఆరోగ్య శాఖ వారిచేవైద్య శిబిరాల నిర్వహణ అంబులెన్స్ ఆరోగ్య సిబ్బందిని నియమించడం, వేములవాడ మునిసిపాలిటీ వారిచే పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, టిఎస్ఆర్టిసి ప్రత్యేక బస్సులు నడుపుటకు, సెస్ వారిచే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు,అగ్నిమాపక విభాగం దాని సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్లను ఉంచడం, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారిచే వేములవాడ (ముఖ్యంగా శ్రీ బద్ది పోచమ్మ దేవాలయం వద్ద), చుట్టుపక్కల గ్రామంలో మత్తు మందు అమ్మకాలపై నిషేధం విధించుటకు, దేవస్థానం నుండియాత్రికుల బస ఏర్పాటు (చౌల్ట్రీలు మరియు పెండల్స్) మొత్తం దేవస్థానం ప్రాంతంలో పారిశుద్ధ్యం, ధర్మ గుండంలో యాత్రికులకు సరఫరా చేసే క్యూ-లైన్ల భద్రతా చర్యలు, రథోత్సవం పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ కోసం కల్యాణోత్సవం, అదనపు కార్మికుల నియామకం చేసి, మెయింటెనెన్స్ క్యూ లైన్ కోసం సత్యసాయి వాలంటీర్లను నియమించడం, క్యూలైన్ వెంబడి, కల్యాణోత్సవం ప్రాంగణాల్లో, ఇతర అవసరమైన ప్రదేశాలలో యాత్రికులకు తాగునీటి సరఫరా చేయుటకు తగు సూచనలు చేశారు. ఈసమావేశంలో రాజన్న ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఆలయ అధికారులు, మునిసిపల్, మెడికల్, అధికారులు పాల్గొన్నారు.

### పాఠశాలల సమస్యల నివారణకు

## సమన్వయ సమావేశం



శంకరపట్నం, ఏప్రిల్ 6(జ్యోతి) గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధి కోసం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో శనివారం వివోలు, ప్రధానోపాధ్యాయులు, అధికారులతో ఎంఈఓ కే వెంకట నరసింహారెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గతంలో గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసి) స్థానంలో ఈ విద్యా సంవత్సరం నుండి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ కమిటీలకు గ్రామంలోని మహిళా గ్రామైక్య సంఘాల(వివో) అధ్యక్షులు చైర్మన్ గా కొనసాగుతారని, ఈ కమిటీలతో హాలో ఏర్పడ్డ సమస్యల నివారణకు కృషి చేయడం జరుగుతుందని ఎం ఈ ఓ కే. వెంకట నరసింహారెడ్డి తెలిపారు. కాగా రాబోయే విద్యా సంవత్సరంలో మండల పరిధిలోని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల పురోభివృద్ధి కోసం, మౌలిక వసతుల కల్పనకై గ్రామైక్య సంఘాల అధ్యక్షులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అదేవిధంగా వారికి తమ విధుల పట్ల అవగాహన కల్పించారు. . ఈ సమావేశంలోఎంపీఓ ఎండి. ఖాజా బషిరుద్దీన్, మండల సూపరింటెండెంట్ శ్రీధర్, ఏపిఎం సుధాకర్, పంచాయతీ రాజ్ ఏఈ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో చంటి పిల్లలు జాగ్రత్త

**- పెరిగిన ఉష్ణోగ్రతతో చిన్నపిల్లలకు ఇబ్బందులు**
**- నిర్లక్ష్యం చేస్తే చర్మ సమస్యలు తప్పవు**
**- వడదెబ్బ నుండి పిల్లలను కాపాడుకోవాలి : పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగసాగర్**

మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి) : ప్రస్తుత వేసవికాలంలో ఎండలు పెరిగిపోతున్నాయి. పగలు ఇళ్లలో నుంచి బయటకు రావడానికి ప్రజలు భయపడిపోతున్నారు. మరోవైపు.. బయటకు వెళ్లేముందు కనీస జాగ్రత్తలు తీసుకోవాలంటూ హెచ్చరిస్తున్నారు నిపుణులు. అయితే ఇంట్లో ఉన్నప్పటికీ పెరుగుతున్న ఉష్ణోగ్రతల వలన చర్మ సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ముఖ్యంగా చిన్న పిల్లలకు చర్మ సమస్యలు వేధిస్తుంటాయి. దద్దర్లు, దురద వంటి సమస్యలు చిన్న పిల్లల సున్నిత చర్మంపై ఎక్కువగా ఇబ్బందిపెడుతుంటాయి. వేసవిలో వారిని జాగ్రత్తగా చూసుకోకపోతే దద్దుర్లు, మొటిమలు వస్తాయి. అందుకే వేసవిలో పిల్లల చర్మం పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. కొందరు పిల్లల వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు సూచనల ప్రకారం.. తల్లిదండ్రులు తమ పసి పిల్లలకు స్నానం చేయించడానికి కాస్త ఆలోచిస్తారు. కానీ వేసవిలో మీ పిల్లలకు ప్రతిరోజూ స్నానం చేయించాలి. దీంతో వారు ఉత్సాహంగా ఉంటారు. వారికి రిఫ్రెష్ కలుగుతుంది. అంతేకాకుండా.. వారికి చర్మానికి ఎలాంటి ఇన్ఫెక్షన్ సమస్య ఉండదు.

**సాధారణ నీటితో స్నానం చేయించాలి**

చంటి పిల్లలకు వేడి నీటిలో స్నానం చేయిస్తే ముందుగా



నీటి ఉష్ణోగ్రతను చెక్ చేయాలి. మరీ వేడిగానీ, చల్లగానీ కాకుండా సాధారణ నీటిలో స్నానం చేయించాలి. ప్రతిరోజూ షాంపూ లేదా సబ్బును అప్లై చేయకపోయినా సాధారణ నీటితో స్నానం చేయించడం వల్ల శిశువు చర్మంపై ఉండే చెమట, ధూళి తొలగిపోతాయి. పొడి చర్మం ఉండే పిల్లలకు ఎక్కువగా రుద్దడం చేయకూడదు. సున్నితంగా రుద్దాలి. స్నానం చేయించగానే.. పిల్లలకు బేబీ క్రీమ్, లోషన్ అప్లై చేయాలి.

**వదులుగా ఉండే దుస్తులు వేయాలి**

దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాలి. పిల్లలకు బిగుతుగా ఉండే దుస్తులు వేయకూడదు. శిశువు చర్మం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోవడానికి వీలుగా ఉండాలి. బిగుతుగా ఉండే దుస్తులు వేయడం వలన పిల్లల చర్మం కందిపోవడం.. ఎర్రగా మారడం జరుగుతుంది. వారికి వేసవిలో కాటన్ దుస్తులు మాత్రమే వేయాలి. పిల్లల చర్మం చాలా సున్నితంగా ఉంటుంది. త్వరగా పొడిబారుతుంది. మాయిశ్చరైజ్ సరిగా లేకపోతే చర్మంలోని తేమ పోతుంది. ఈ సమయంలో మాయిశ్చరైజర్ చేయాలి. వడదెబ్బ నుండి రక్షిస్తుంది. బయటకు వెళ్లినప్పుడు పిల్లలకు పూర్తిగా దుస్తులు వేయాలి. టోపీ పెట్టుకోవడమే కాకుండా.. ఒక గొడుగు కూడా తీసుకెళ్లాలి. వేడి దద్దుర్లు నుండి దూరంగా ఉండటానికి బేబీ సనిస్క్రీన్ ను అప్లై చేయాలి.

**మధ్యాహ్నం పిల్లలను బయటకు తీసుకురావద్దు..**

ఎండాకాలం నేపథ్యంలో మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. ఈ సమయంలో పిల్లలను బయటకు తీసుకురావద్దు. ఎందుకంటే ఈ సమయంలో బయటకు తీసుకురావడం వలన హీట్ స్ట్రోక్, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఇంట్లో ఏసీలో పిల్లలను ఎక్కువ సమయం ఉంచకూడదు. ఇలా చేయడం వలన వారి చర్మం చిన్నపాటి వేడిని కూడా తట్టుకోలేదు. అలాగే ఎక్కువ సమయం ఏసిలో ఉండడం వలన చర్మం పొడిబారుతుంది.

**పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి**
**డాక్టర్ గంగా సాగర్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, మెట్ పల్లి**

ప్రస్తుతం ఎండాకాలంలో చంటి పిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలి. పిల్లలు హైడ్రేటెడ్ గా ఉండేలా చేయాలి. పిల్లలకు చర్మ సమస్యలు రాకుండా ఉండేందుకు వారికి మధ్య మధ్యలో మూడు నుంచి నాలుగు చెంచాల నీళ్లు తాగించాలి. పిల్లలకు బాగా హైడ్రేషన్ ఉంటే చెమట పట్టదని అనుకుంటారు. కానీ అది నిజం కాదు. చెమట పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎక్కువగా ఇబ్బందులు ఉంటే వెంటనే స్థానిక వైద్యులను సంప్రదించాలి.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్ రిమాండ్



వేములవాడ, ఏప్రిల్ 6, (ప్రజాజ్యోతి): ఈ నెల రెండో తేదీన జరిగిన సిర్రం మహేష్ హత్య కేసులో నిందితుడైన దర్ర తిరుపతిని శనివారం అరెస్ట్ చేసి, రిమాండ్ కి పంపించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సిర్ర మహేష్ కి గత 12 సంవత్సరాలు క్రితం పద్మతో వివాహం జరగగా, ఇద్దరు కూతుర్లు ఉన్నారన్నారని తెలిపారు. గత మూడు సంవత్సరాల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలతో భార్యతో విడిపోయి, సిర్రం మహేష్ ఒంటరిగా ఉంటున్నాడని తెలిపారు. గత సంవత్సరం నుండి మహేష్ వేములవాడలో బిల్డింగ్ మేస్త్రిల దగ్గర కూలీగా పని చేస్తూ జీవిస్తున్నాడని, గత ఆరు నెలల నుండి భగవంతరావు నగర్ కు చెందిన బుట్టి శ్రీనివాస్ రేకుల రూమ్ లో కిరాయికి ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడని అన్నారు. కాగా భగవంతరావు నగర్ కి చెందిన ధర్ర తిరుపతి కూడా బిల్డింగ్ మేస్త్రీల దగ్గర కూలీగా పని చేస్తూ సిర్రం మహేష్ తో స్నేహం ఏర్పడిందని, గత నాలుగు నెలల నుండి సిర్రమ్ మహేష్ యొక్క రూమ్ లో దర్ర తిరుపతి ఉంటున్నాడన్నారు. కాగా తిరుపతి కూడా ఒంటరి జీవితం గడుపుతున్నాడని, ఈ క్రమంలో శిర్రం మహేష్ రూమ్ లో వుంటున్నందుకు తిరుపతి కిరాయి డబ్బులు ఇవ్వడం లేదని, కిరాయి లేకుండా ఫ్రీగా ఉంటున్నాడని సీర్రం మహేష్ దర్రా తిరుపతిని రోజు సూటి పోటి మాటలతో వేధిస్తుండేవాడని, మానసికంగా వేదించడంతో అతని వేదింపులు బుట్టి శ్రీనివాస్ కి చెప్పుకుంటూ దర్ర తిరుపతి బాధపడుతుండేవాడన్నారు. అలాగే మహేష్ తిరుపతిని మిగతా కూలీల ముందు చులకనగా మాట్లాడేవాడని, అట్టి విషయం మనసులో పెట్టుకొని తిరుపతి మహేష్ ని ఎలాగైనా చంపాలని ఉద్దేశంతో ఏప్రిల్ 1వ తేదీ రాత్రి మహేష్ రూమ్ కి వెళ్ళి మృతునికి బాగా మద్యం త్రాగించి, మృతుడు మద్యం మత్తులో ఉండగా నిందితుడు పెద్ద సిమెంట్ బండరాయి మహేష్ ముఖంపై పలుమార్లు కొట్టి చంపి, అక్కడి నుండి పారిపోయాడన్నారు. నమ్మదగిన సమాచారం మేరకు నిందితున్ని చెక్కపల్లి రోడ్డులో సబ్స్టేషన్ దగ్గర వేములవాడ ఇంచార్జీ సిఐ శ్రీనివాస్ తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుకుని, క్రైం సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి అక్కడ పొదల్లో దాచిన రక్తపు మరకలు గల నిందుతుని బట్టలు, హత్యకు ఉపయోగించిన సిమెంట్ బండరాయిని స్వాధీనం చేసుకొని, నిందితున్ని రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిఐ శ్రీనివాస్, ఎస్సై అంజయ్య పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో శనివారం బిస్మిల్లా మజీద్ లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు, జువ్వడి కృష్ణారావు,కొమిరెడ్డి విజయ్ ఆజాద్ ల ఆధ్వర్యంలో మెట్ ప ల్లి పట్టణ మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ,ఈ కార్యక్రమంలో సోయల్ సలహా షకీల్, షేక్ మహ్మద్ రైస్, అసీం, షకిల్ ,కలీం, తదితర మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.






## రైతులకు వెంటనే 500 బోనస్ ప్రకటించాలి

**జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

జగిత్యాల, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వాలని నష్టపోయిన పంటలకు ఎకరాకు 25 వేల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని జరిగిన బీఆర్ఎస్ రైతు దీక్షలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత పాల్గొన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంటు లేదు నీళ్లు లేవు కన్నీళ్లే మిగిలాయని పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల పరిహారం చెల్లించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. చనిపోయిన రైతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం చెల్లించాలని రైతులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. 2 లక్షల రైతు రుణమాఫీ రైతుబంధు 15 వేలు వడ్లకు మక్కలకు 500 బోనస్ రైతు కూలీలకు 12 వేలు కౌలు రైతులకు 15 వేలు ఇస్తామని చెప్పిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ బీజేపీ దొందూ దొందే అని అన్నారు. కేసీఆర్ రైతుల దగ్గరికి వస్తున్నాడు కాబట్టి బీజేపీకి రైతులు ఇప్పుడు గుర్తొస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రైతులను ఆదుకోవాలని వడ్లు కొనబోమని చెప్పింది బీజేపీ కాదా అని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో పంటలు పండడం తప్ప ఎండుడు లేదని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు తప్పకుండ గుణపాఠం చెప్తారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మేలు చేసే దాకా బీఆర్ఎస్ పోరాడుతుందని రైతులు ధైర్యంగా ఉండాలని ఎవరూ ఆత్మహత్య చేసుకోవద్దు మీకు అండగా మేముంటాం అని భరోసా ఇచ్చారు.



## జన జాతర కు తరలిన మండల కాంగ్రెస్ నాయకులు

శంకరపట్నం, ఏప్రిల్ 6 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గంలోని తుక్కుగూడలో శనివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పోలింగ్ బూత్, క్లస్టర్ ఇన్చార్జీలు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో శనివారం బయలుదేరి వెళ్లారు.

## బీజేపీ పార్టీ శక్తి కేంద్రం కార్యకర్తల టిఫిన్ బయట సమావేశం

**బీజేపీ44 ఆవిర్భావ దినోత్సవం**

**ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**



జమ్మికుంట,ఏప్రిల్6(ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం లో శక్తి కేంద్రం కార్యకర్తల టిఫిన్ బయ కార్యక్రమాన్నిలో ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఏకాత్మ మానవవాదం, అంత్యోదయ ఆలంబనగా, క్రమశిక్షణ,అకుంఠిత దీక్ష, అంకిత భావానికి, ప్రతిరూపమైన,దేశాభివృద్ధి యజ్ఞంలో నిరంతరాయంగా నిమగ్నమై,ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతాపార్టీ కార్యకర్తలుగా మన అందరం గర్వపడే విధంగా నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాత ను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో మనందరం భాగస్వామ్యం కావాలని కోరుతూ, కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థికి ప్రజలు మద్దతు తెలిపే విధంగా మనందరం కృషి చేయాలని ఆకుల రాజేందర్ అన్నారు...ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు పొన్నగంటి రవికుమార్, రావుల మైపాల్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఉడుగుల రవికుమార్, ఆకుల పోశయ్య, రాజు, దేవులపల్లి నవీన్, ప్రశాంత్, కొమురయ్య, సాంబయ్య అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు..

## ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , ఏప్రిల్ 6: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు శనివారం గోమాస శ్రీనివాస్ పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నాయకులను కలిశారు. ఈ సందర్భంగా గుజ్జుల రామకృష్ణారెడ్డి గోమాస శ్రీనివాస్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ నాయకులతో పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీస అర్జున్ రావు, అధికేశవరావు, పిన్నింటి రాజు, నారాయణస్వామి, రాంసింగ్, పల్లె సదానందం, చాతరాజు రమేష్, పర్స సమ్మయ్య, చక్రదర్ రెడ్డి, క్రాంతి కుమార్,ఎండీ ఫహీం, బిసినవేణి శ్రీనివాస్, పుట్ట రవి, ఎల్లంకి రాజన్న, మనోహర్, రమేష్, శ్రీనివాస్ మూర్తి, ఆనంద్, మంతని కృష్ణ, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# దుకాణాలు తమ హద్దులలో నిర్వహించుకోవాలి

**అతిక్రమిస్తే చర్యలు, కార్యదర్శి హెచ్చరిక**

శంకరపట్నం, ప్రజాతంత్ర, ఏప్రిల్ 6: మండల కేంద్రం కేశవపట్నంలోని జాతీయ రహదారి, గ్రామ ప్రధాన రహదారికి ఇరువైపులా గల ఇండ్లలో దుకాణాలను నడుపుతున్న వారు జాతీయ రహదారికి 50 అడుగుల దూరంలో, గ్రామంలోనికి వెళ్లే ప్రధాన రహదారికి రోడ్డు మధ్య నుండి 33 ఫీట్ల దూరంలో దుకాణాలను నడిపించుకోవాలని కార్యదర్శి శుక్రవారం హెచ్చరికలు జారీ చేశారు. కార్యదర్శి నర్సయ్య గ్రామంలోని వర్తక వ్యాపార సంఘం నేతలతో మాట్లాడి జాతీయ రహదారి మధ్యలో నుండి సుమారు 50 అడుగుల దూరంలో తమ దుకాణాలను నడిపించుకోవాలని గతంలోనే కార్యదర్శి సూచించిన దుకాణ దారులు నిబంధనలను ఉల్లంఘించి దాదాపు రోడ్డు వరకు తమ దుకాణా పందిళ్లు పరిచి సామాగ్రిని ప్రదర్శించడం, బోర్డులను పాతడం వల్ల వినియోగదారుల వాహనాలు నిలిపే



పార్కింగ్ స్థలము లేక రోడ్డుపై ప్రయాణించే పాదాచారులకు, వాహనదారులకు, రవాణా సౌకర్యానికి రోడ్డు రద్దీగా మారి ఇబ్బందులు తున్నా దృష్ట్యా రోడ్డు ప్రమాదాల నివారణకు అని కోరినట్లు తెలిపారు. గ్రామంలోనికి వెళ్లే ప్రధాన రహదారిలో మద్యం దుకాణం వద్ద పార్కింగ్ స్థలం లేక వినియోగదారులతో ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే వారు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత గురువారం బస్టాండ్ సమీపంలో నడిరోడ్డుపై దురదృష్టవశాత్తు జరిగిన ప్రమాదంలో మండలానికి చెందిన యువకుడు మృతి చెందడం విచారకరం. సోమవారంలోగా నిబంధనలు అతిక్రమించిన దుకాణాదారులు గతంలో చూపిన హద్దులలోపు సర్దుబాటు చేసుకోవాలని కోరారు. లేనియెడల గ్రామపంచాయతీ సిబ్బంది చేత వాటిని తొలగించి, ఇష్టానుసారంగా తమ ఇండ్ల ముందు పోసిన ర్యాంపులతో కలుగుతున్న పార్కింగ్ సమస్య వలన నిబంధనలకు అనుగుణంగా వాటిని జెసిబి సహాయంతో చదును చేస్తామని తెలిపారు. ఇప్పటికే రోడ్డుకి ఇరువైపులా సుమారు మీటరున్నర వెడల్పుతో రోడ్డు కూరుకుపోయి హైవే కాస్త డబుల్ రోడ్డు గా మారిందని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోవడమే కాకుండా ఐదు వేల రూపాయల జరిమాన విధిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 6 ( ప్రజా జ్యోతి) :భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ గ మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 రోజున పార్టీ ఆవిర్భవించడం జరిగిందని పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఏకాత్మ జాతీయవాద సిద్ధాంతాల పునాదులపై ఏర్పడి సమకాలిన గ్లోబల్ ట్రెండ్అనుగుణంగా దేశ ప్రగతి ప్రజా సంక్షేమం నయా సాంకేతిక నైపుణ్యాలు ఆధారంగా వికసిత్ భారత్ నిర్మాణాన్ని చేపట్టి అన్ని వర్గాల ప్రజలను ఈ మహాయజ్ఞంలో భాగస్వామ్యం చేసి భారత్ ను విశ్వగురువుగా నిలబెట్టాలనే అకుంఠిత దీక్షతో దేశయోగ క్షేమానికి అంకితమైన ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ కలిగిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మెట్ పల్లి పట్టణంలో జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి నవీన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెట్లపల్లి మీనా, బిజెపి నాయకులు న్యాయవాది వడ్డేపల్లి శ్రీనివాస్, ఎస్టి మోర్చా అధ్యక్షులు మన్నె గంగాధర్, జిల్లా కార్యక సభ్యులు గంప శ్రీనివాస్, బిజెపి పట్టణ బీజేవైఎం అధికార ప్రతినిధి జిల్లా బొడ్ల నరేష్, ప్రధాన కార్యదర్శి కుడుకల రఘు, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి కలికోట శ్రీకాంత్, ఉపాధ్యక్షు ఉపాధ్యక్షులు బోడ్ల నగేష్, మద్దెల లావణ్య, కొయ్యల లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షు అధ్యక్షురాలు పుల్ల సౌజన్య, కార్యక సభ్యులు వరలక్ష్మి , సోమిరెడ్డి సునీత, నరసింహారెడ్డి, జలంధర్, శ్రీనివాస్ బోడ్ల ఆనంద్, శాంతి, కిరణ్, గోపవేని రమేష్ యాదవ్, లోలపుఅనిల్, జుంగుల అనిల్ గౌడ్, కుమారు, దేవరాజ్యం, భీమ్నాథ్ విజయ్, తల్లోజి భాస్కర్, ముక్క నరేష్, అరికల రాకేష్ సాయి ప్రసాద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**డి.పి.ఓ. ఆశాలత**

**త్రాగునీటి సరఫరా సమస్య పరిష్కారం కొరకు సెల్ ఫోన్ నెంబర్ 9000963292 కు ఫోన్ చేయాలి**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) , ఏప్రిల్ -06:జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరా పర్యవేక్షణకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, త్రాగునీటి సరఫరాపై వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవికాలంలో జిల్లాలో త్రాగునీటి సరఫరా పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని, పెద్దపల్లి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించేందుకు జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, త్రాగునీటి సరఫరా సమస్యలు ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలు సెల్ ఫోన్ నెంబర్ 9000963292 కు ఫోన్ చేసి సమస్య తెలియజేయాలని, సదరు సమస్యను వెంటనే క్షేత్రస్థాయిలో పరిష్కరించి నీటి సరఫరా పునరుద్ధరణ అయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## దేశప్రజల ఆశీస్సులతో అంచెలంచెలుగా ఎదిగిన బిజెపి

**-సిద్ధాంతమే కార్యకర్తల ఊపిరి..**

**-వాజపాయి, అద్వాని మార్గదర్శకులు..**

**-కమలంజెండా ఆవిష్కరించిన గుజ్జుల.**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ 06: దేశప్రజల ఆశీస్సులతోనే ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ అంచెలంచెలుగా ఎదిగిందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. బిజెపి 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో కమలం జెండాను ఆవిష్కరించారు. ఈ సంద్రభంగా గుజ్జుల మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం, దేశం కోసం, ధర్మం కోసం బిజెపి కార్యకర్తలు ప్రాణత్యాగానికి కూడా వెనకాడబోరని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాంటి విశిష్ట గుణ సమపద కలిగిన కార్యకర్తలు కేవలం బిజెపిలోని కనిపిస్తారన్నారు. పార్టీని అగ్ర శిఖరాలకు చేర్చిన అటలుబిహారి వాజపాయి, లాలకృష్ణ అద్వానీ, శ్యామాప్రసాద్ ముఖర్జీ ప్రేరణతో బిజెపిని మరింత బలోపేతం చేస్తామని ప్రకటించారు. అందుకే 135 యేళ్ళ చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి 1996,1998,1999, 2014, 2019లో అధికారాన్ని అప్పగించారని తెలిపారు. అంతేకాదు మరోసారి అఖండ విజయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడో టర్మ్‌లో సంచలనాత్మక నిర్ణయాలు ఉండబోతున్నాయని పేర్కొన్నారు. ఈ దెబ్బతో దేశ వ్యతిరేకుల భరతం పట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా 400 స్థానాలను సాధిస్తుందన్న గుజ్జుల, వాటిల్లో పెద్దపల్లి పార్లమెంటు పేరు సైతం ఉంటుందని స్పష్టం చేశారు. పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాసును గెలిపించడం కోరకు ప్రతీ కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చాదు. ఈ ఆవ్రిభావ వేడుకల్లో సీనియర్ నాయకులు మీసా అర్జున్ రావు, ఠాగూర్ రాంసింగ్, ఆది కేశవరావు, పిన్నింటి రాజు, కొంతం శ్రీనివాసరెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాసరావు, పర్స సమ్మయ్య, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, అక్కేపల్లి క్రాంతి, ఎండీ. ఫహీముద్దీన్, తుడి రవీందర్, చాతరాజు రమేష్, మోర మనోహర్, మెరుగు రవీందర్, కొమిరిశెట్టి రమేష్, తూముల మల్లారెడ్డి, మంతెన కృష్ణ, రేడపాక కృష్ణ, గర్రెపల్లి నారాయణస్వామి, మొండెద్దుల జగన్, ఎల్లంకి రాజేందర్, చుంచు సంపత్, శ్రీనివాసమూర్తి, వడక్కపూర్ ఆనంద్, వడ్నాల లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను పరామర్శించిన కేటీఆర్



జగిత్యాల, ఏప్రిల్ 6 (ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఇటీవల జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తండ్రి స్వర్గస్తులు అయిన సంగతి తెలిసిందే. ప్రముఖ న్యాయవాది మాకునూరి హన్మంత రావు చిత్రపటానికి కెటిఆర్ నివాళులు అర్పించారు. కెటిఆర్ వెంట టెస్కాబ్ ఛైర్మన్ రవిందర్ రావ్, జగిత్యాల జడ్పి చైర్ పర్సన్ దావ వసంత, మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డాక్టర్ చంద్రశేకర్ గౌడ్ తదితరులు ఉన్నారు